

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 5 ఆగస్టు 2025 పేజీలు 8


దేశభక్తిని పెంపొందించేలా..

# హర్ ఘర్ తిరంగా

ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకం ఎగురవేయాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. హర్ ఘర్ తిరంగా 2025 సందర్భంగా ప్రచార పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో మిగతా 2లో...

అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఈనెల 6న జాబ్ మేళా

నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

వివరాలు 2లో...



## రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట దుర్గ ప్రసాద్ నాని



వివరాలు 8లో

## సహకార సంఘాలను అప్పుల ఊబిలో నెట్టి ఎరువులు రావడం లేదంటే ఎలా..?

- మీరు మీ నాయకులు దోచుకుని సహకార సంఘాలను నిర్వీర్యం చేయలేదా...
- నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం ఇష్టం లేదా.....
- మతి భ్రమించి చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోండి
- మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పై ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆగ్రహం



**పామర్రు ఆగస్టు 4 మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ పాలనలో సహకార సంఘాలను నిర్వీర్యం చేసి వాటిని అప్పుల పాలు చేసిన నాయకులు నేడు సంఘాల ద్వారా యూరియా, ఎరువులు ఇవ్వడం లేదంటూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఎద్దేవా చేశారు. గత పాలనలో అప్పటి సహకార సంఘాలకు చైర్మన్‌లుగా ఉన్నవారు మిగతా 2లో






(మొదటిపేజీ తరువాయి)

## దేశభక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా

భాగంగా ప్రజలలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా జిల్లా అంతటా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 8 వరకు పాఠశాల, అన్ని విద్యా సంస్థలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు తెలిపారు. ప్రభుత్వ భవనాలను అలంకరించడం విద్యార్థులకు తిరంగా రంగోలి, తిరంగా రాఖీ మేకింగ్ వర్క్ షాప్స్, తిరంగా వేవ్స్ అండ్ ట్రెడ్స్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 9 నుండి 12వ తేదీ వరకు తిరంగా మహోత్సవ్ పేరుతో ప్రజా ప్రతినిధులు, వి.ఐ.పి లు పాల్గొనేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో స్థానిక ఉత్పత్తులతో డ్వాక్రా మహిళలతో తిరంగా కలర్ థీం తో ప్రత్యేక తిరంగా మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హర్ ఘర్ తిరంగా సేల్ఫీ బూత్‌లను ఏర్పాటు చేయడం, ఫోటోలను www.harghartiranga.com వెబ్సైటులో అప్లోడ్ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరంగా బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు తిరంగా యాత్ర 13 నుండి 15వ తేదీ వరకు ప్రభుత్వ భవనాలను, పాఠశాలలను, హోటళ్ళ ను, వంతెనలు, డ్యాంలను విద్యుదీకరించి, అలంకరించి జాతీయ జెండాలను ఎగురవేయడానికి సిద్ధం చేయాలన్నారు ఈ కార్యక్రమాలకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డి ఆర్ ఓ ఎం. లక్ష్మీనరసింహం, యువజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావును పరామర్శించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఆగస్టు 4 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మేడూరు గ్రామంలో వీరంకి సుబ్బారావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. సుబ్బారావు గృహానికి వెళ్లిన కుమార్ రాజా ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవర సంబరంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఆగస్టు 4 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మేడూరు గ్రామంలో జరిగిన రజకుల దేవర సంబరం కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామంలోని వీరంకి వారి దేవర గుడిలో జరిగిన పూజా కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ



**నందిగామ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహనరెడ్డి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలం లోని ఐతవరం, చందాపురం,కేతవీరునిపాడు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు మంచాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన బాబును మనమందరం ప్రశ్నించి ప్రజలకి తెలియజేయాలని దిశా నిర్దేశం చేశారు.ఐతవరం గ్రామ అధ్యక్షునిగా చుండు శేషగిరిరావు ని, చందాపురం గ్రామ అధ్యక్షునిగా యాద్దనపూడి స్వామి ని, కేతవీరునిపాడు అధ్యక్షునిగా నేలవెల్లి నరేంద్ర బాబు ని ఆ గ్రామల పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల శ్రీనివాసరావు (బుజ్జి ), రాష్ట్ర యూత్ విభాగం సంయుక్త కార్యదర్శి మద్దూకూరి సాయి, జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివానాగేశ్వరావు, పెసరమెల్లి స్టాలిన్, అరిగేల సుందరమ్మ,నాయిడి ఉదయలక్ష్మి,మద్దూకూరిలక్ష్మి నారాయణ,కోట స్వామి, చలమల నాగేశ్వరావు, మహేష్, తాడపనేని నాని, జానకిప్రసాద్,, పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 6న జాబ్ మేళా

### నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.06.08.2025 బుధవారం ఉదయం 09:00 గంటలకు అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ,తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, హెచ్డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బంధన్ బ్యాంకు లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, స్విగ్గి ఇన్స్టామార్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్. పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి, పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఆగష్టు 6న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 63006 18985, 79955 34572 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఆరోగ్యమే మహాభాగ్యము కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్

**జగ్గయ్యపేట,ఆగస్టు 4,మేజర్ న్యూస్ :** సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో 15, 16, 18, వార్డులలో శ్రీ రేణుక అమ్మవారి గుడిసెంటర్ వద్ద( చెరువు బజారు లో) 0 5 -8- 2025 నుండి 7- 8- 2025 వరకు, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, మూడు రోజులు జయప్రద ఫౌండేషన్ వారిచే (హాస్పిటల్ ఆన్ వీల్స్),సంచార వైద్యశాల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ వైద్య శిబిరంలలో కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్ళజోడులు, శుక్లములు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయబడును. దంత వైద్య శిబిరం పంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వబడును. జనరల్ వైద్య శిబిరం షుగరు, బిపి, రక్త పరీక్షలు,ఈసీజీ, ఎక్రే, మొదలు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వబడును.ఈ వైద్య శిబిరం ప్రారంభమునకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు వై సత్య కుమార్ యాదవ్,ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు రామ్ రాజగోపాల్ తాతయ్య,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొనుచున్నారు. ఈ శిబిరాన్ని పట్టణ వార్డు ప్రజలు వినియోగించుకొనవలసినదిగా కోరుచున్నానని తొండపు దశరథ జనార్ధన్. చైర్మన్ జయప్రద ఫౌండేషన్ వారు ఒక ప్రకటన తెలిపారు.

## దేవాంగ జాతి ప్రయోజనాల కోసం ఉద్యమిద్దాం

**పెడన మేజర్ న్యూస్:** దేవాంగ కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజకీయంగా దేవాంగ కులస్తులు ఒక ప్రత్యేకమైన గుర్తింపును కూడా రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ పొందాలని శ్రీశైల, తిరుపతి నిత్య అన్నదాన దేవాంగ సత్రం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు గూడూరు మండలం పోలవరం గ్రామంలో దేవాంగ కులస్తుల పెద్దల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాంగ కుల ఉనికి కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అవసరమైతే ఉద్యమించాలని కోరారు. అనంతరం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనంద్ మాట్లాడుతూ రాజకీయంగా రాణించాలంటే ప్రతి ఒక్కరిలోనూ ఐక్యత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం చౌడేశ్వరి దేవి అమ్మవారి ఫోటోతో కూడిన జై దేవాంగ అనే స్టిక్కర్ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నక్కిన చిన్న వెంకటరాయుడు ఊటుకూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాడిశెట్టి శివ శంకరయ్య కొండపల్లి పరమేశ్వరరావు పులి రామచంద్ర చల్లా రామారావు మాడా రాము గొట్టం గణేష్ అల్లంకి నాగేశ్వరరావు, సుధీర్ కుమార్ ఉన్నారు.

## ప్రతి కాంప్లెక్స్‌కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండాలి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి కాంప్లెక్స్ కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బీసెంట్ రోడ్, ఏలూరు రోడ్, లెనిన్ సెంటర్, జింఖానా గ్రౌండ్, అల్లూరి సీతారామరాజు పార్క్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రతి కాంప్లెక్స్ కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేటట్టు అధికారులు నిర్ధారించాలని అన్నారు. నగర పాలక సంస్థవైతే సరిపడా మరుగుదొడ్లు ఉండాలని, ప్రైవేట్ కాంప్లెక్స్ లైతే వారు కూడా ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేటట్టు చూసుకోవాలని లేనిచో నిర్మించు కోవాలని, అధికారులు కాంప్లెక్స్ అన్ని కాంప్లెక్స్ లు పరిశీలించి ప్రైవేట్ కాంప్లెక్స్ లలో మరుగుదొడ్లు లేకపోతే వారి ట్రేడ్ లైసెన్స్ లను క్యాన్సిల్ చేయాలన అన్నారు. నగర పరిధిలో కనీసం సర్కిల్ కి ఒకటి ఉండేటట్టు పింక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సర్కిల్ 3 పరిధిలో గల బెంజ్ సర్కిల్ లో ఉన్న పింక్ టాయిలెట్ లో మహిళలకు అవసరమైన వసతులు ఇంకా ఏమైనా ఉన్నచో వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, సత్యకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార సంఘాలను అప్పుల ఊబిలో నెట్టి ఎరువులు రావడం లేదంటే ఎలా..?

(మొదటిపేజీ తరువాయి)

సొసైటీలను అప్పుల ఊబిలో నింపడమే కాక మార్క్ ఫెడ్ ద్వారా వచ్చిన ఎరువులను విక్రయించి ఆ నగదును జమ చేయకపోవడంతో సహకార సంఘాలకు ఎరువులను సరఫరా చేసేందుకు మార్క్ ఫెడ్ నిరాకరించిందన్నారు. పామర్రు పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందుకు ఉదాహరణగా మొవ్వ మండలం చినముత్తేవి సహకార సంఘాన్ని పేర్కొన్నారు. ఆ సంఘానికి ఎరువులు రాకపోవడంతో మార్క్ ఫెడ్ ను సంప్రదించగా పాత బకాయిలు చెల్లిస్తే నూతనంగా ఎరువులు ఇస్తామని స్పష్టం చేశారన్నారు. దీనితో నూతన చైర్మన్ రెండు లక్షల పదివేల రూపాయలు చెల్లించి ఎరువులు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా లేనివిధంగా పామర్రు నియోజకవర్గానికి అత్యధికంగా ఎరువులు రావడం జరిగిందన్నారు. కేవలం అభద్రతాభావంతో ఉన్న మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటబెట్టుకుని తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎరువులు అందడం లేదని వినతి పత్రాలు ఇవ్వడం ఈ ఏడాది పెద్ద జోకుగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికే ప్రజలు సహకార సంఘాలలో జరిగిన మోసాలను గుర్తించి కైలే అనిల్ కుమార్ చేస్తున్న హడావుడి గమనిస్తూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రానున్న కాలంలో రైతులు, ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన జోష్యం చెప్పారు. తనకు పామర్రు నియోజకవర్గంలో ఎటువంటి భూములు లేవని విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి ప్రకటిస్తున్న కైలే పామర్రులో వ్యవసాయ భూమి ఉన్నట్లుగా ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ఇచ్చిన అఫిడవిట్ లో పేర్కొన్నారని తెలిపారు. దాని ఆధారంగా ప్రస్తుతం ఆయనకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదలయ్యాయన్నారు. కానీ నాకు సెంటు భూమిలేదని శాసనసభ్యులు కుమార్ రాజా తనపై లేనిపోని నిందలు వేస్తున్నారని ఆయన ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నామని వాటిని కాదని ఎలా అంటున్నారని ప్రశ్నించారు కైలే అనిల్ కుమార్ ఇదే విధంగా ప్రవర్తిస్తే ఆయన వెనుక ఉన్న కార్యకర్తలు కూడా ఉండకుండా పోతారనే విషయాన్ని గ్రహించాలని సూచించారు.

అభివృద్ధి విషయానికి వస్తే నియోజకవర్గంలో ఇప్పటికే 496 సీసీ రోడ్లను నిర్మించామని వాటిని నిర్మించడం తప్పా అంటూ ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వం వచ్చిన 12 నెలల కాలంలోనే పామర్రులోని ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి పరచి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచామన్నారు. పామర్రులో ఆరు కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రి పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులు నీకు కనిపించడం లేదా, లేకపోతే ఇటువంటి అభివృద్ధి జరగడం మీకు ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం ఇష్టం లేకపోతే బహిరంగంగా ఈ విషయాన్ని ఆయన ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే వాటిని వక్రీకరిస్తూ మతి భ్రమించి మండలాల్లో పర్యటిస్తూ లేని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గత ఐదు సంవత్సరాల కాలంలో దోచుకోవడం వల్లే ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించారనేని విషయం ఆయన గమనించాలన్నారు. ఇదేవిధంగా ఇంకా అసత్య ఆరోపణలు చేస్తూ ఉంటే ప్రజలు ఈసారి డిపాజిట్లు కూడా రాకుండా చేస్తారనే విషయాన్ని అనిల్ కుమార్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పామర్రు, మొవ్వ మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకరరావు, చినముత్తేవి, అవురుపూడి సహకార సంఘాల చైర్మన్ లు కొసరాజు ప్రకాష్ మాధుర్, వీర్ల నరేష్, చాట్ల రమేష్, మంతెన వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలలో చిరస్మరణీయంగా శ్రీ సత్య సాయి సేవ సమితి





నందిగామ, ఆగస్టు 4, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సేవా కార్యక్రమాలు చిరస్మరణీయంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో, సమాజానికి ఉపయుక్తమైన నైపుణ్యాలను అందించాలనే సంకల్పంతో, జ్యూట్ బ్యాగ్ తయారీ, ప్రింటింగ్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సోమవారం సత్య సాయి సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, "ఇలాంటి శిక్షణ కేంద్రాలు యువతకు ఆత్మనిర్భరత సాధించడానికి దోహదపడతాయి. పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండే జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, సేవా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత శిక్షణ ద్వారా మహిళలు, యువతకు నూతన అవకాశాలు లభించనున్నాయి. ఇది స్థానిక సమాజ అభివృద్ధికి తోడ్పడే అను బంధ చర్యగా భావించబడుతుంది. సత్యసాయి సేవా సమితి ఎల్లప్పుడూ నిస్వార్థ సేవకు మారుపేరు. ఈ శిక్షణ కేంద్రం ప్రారంభం ద్వారా వారి సేవా యాత్రకు మరో గొప్ప మెట్టు చేర్చారు. పేదరిక నిర్మూలన (పూర్ టు రిచ్) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టా త్మకంగా పి4 విధానానికి శ్రీకారం చుట్టారు దానిని శ్రీ సత్యసాయి సేవా సమితి వారు సృజనాత్మక సద్గుణంతో ఇద్దరు పేద విద్యార్థులను మార్గదర్శ కులుగా దత్తత తీసుకోవడం జరిగింది. ఈ విధానాన్ని ప్రోత్సహిస్తూ సమాజం లో ప్రతి ఒక్కరికి ప్రేరణాత్మకంగా నిలిచిన సత్యసాయి సేవా కమిటీ సభ్యులను పేరుపేరునా మనస్ఫూర్తిగా తంగిరాల సౌమ్య అభినందించారు. త్వరలో నూత నంగా పెళ్లి చేసుకోనున్న పేద నూతన వధూవరులు సతీష్, ఆకాంక్ష సత్యసా యి సేవా సమితి వారి ద్వారా 40,000 రూపాయల ఆర్థిక సహాయము గృహోపకరణ సామగ్రిని కమిటీ సభ్యులు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరా ల సౌమ్య చేతులమీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి,మహిళలు సత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఆరోగ్య హక్కుల పరిరక్షణకు సిసిఆర్ వినతిపత్రాలు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జాతీయ స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) ఆధ్వర్యంలో ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కృష్ణా జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ ఓ), జిల్లా విద్యా శాఖాధికారి (డిఇఓ) కార్యాలయాలలో వినతిపత్రాలు, సమాచార దరఖాస్తులు సమర్పించే ప్రత్యేక కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యంగా రెండు ప్రధాన అంశాలపై కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కృష్ణాజిల్లా సభ్యులు పెయ్యల సురేష్ బాబు, జంగాల నాగేంద్ర రావు, కాండ్రు అలెగ్జాండర్ లు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిసిఆర్ సభ్యులు పెయ్యల సురేష్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్ల అమలుపై స్పష్టత కోరుతూ కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారికి సమాచార దరఖాస్తు(ఆర్టీఐ) దాఖలు చేశామని, పేద విద్యార్థులకు న్యాయమైన అవకాశాలు లభించేందుకు ఇది చాలా కీలకమని పేర్కొన్నారు. అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ – 2010 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సదు పాయాలను ఏర్పాటు చేయాలని,, వినియోగదారుల రక్షణ చట్టం – 2019 ప్రకారం ఆరోగ్య సేవలపై బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డిఎంహెచ్ ఓ)కు వినతిపత్రం సమర్పిం చామన్నారు. అదేవిధంగా డిఇఓ కు సమాచార దరఖాస్తు, డిఎంహెచ్ ఓకు వినతిపత్రం సమర్పించడం ద్వారా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులము ప్రజా హక్కుల పరిరక్షణలో తమ బాధ్యతను నిలబెట్టుకుంటూ, ప్రభుత్వ యంత్రాంగాన్ని బాధ్యతాయుతంగా నడిపించే దిశగా మరో కీలక అడుగు వేసామన్నారు. ప్రజల విద్యా, ఆరోగ్య హక్కుల పరిరక్షణకు ఈ ఉద్యమం మరింత బలపడాలని జాతీయ స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆశిస్తోందని, సామాజిక చైతన్యం పెరిగేందుకు ప్రతి పౌరుడు సిసిఆర్లో భాగస్వామి కావాలంటూ సిసిఆర్ సభ్యులు పెయ్యల సురేష్ బాబు, జంగాల నాగేంద్ర రావు, కాండ్రు అలెగ్జాండర్లు పిలుపునిచ్చారు.



## "పెన్" సేవాపురస్కారానికి చలమలశెట్టి వెంకటలక్ష్మి ఎంపిక

మచిలీపట్నం మేజర్ న్యూస్ : గ్రీన్ కో డైరె క్టర్, మాజీ మచిలీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ చలమలశెట్టి వెంకటలక్ష్మిను నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్ ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా, "పెన్" జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చబోయే ప్రత్యేక సమావేశాలకు ఆమెను అతిథిగా ఆహ్వానించారు. జర్నలిజం రం గంలో విశిష్ట సేవలందించిన సీనియర్ జర్న లిస్టులు, సమాజ సేవకులను ఈ సమా వేశంలో సత్కరించనున్నారు. సేవా కార్యక్ర మాల ద్వారా ప్రజల మనసులను గెలు చుకున్న చలమలశెట్టి వెంకటలక్ష్మిను "పెన్ సేవాపురస్కారం"కు ఎంపిక చేసినట్లు బడే ప్రభాకర్ తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆమె స్వీకరించాలని కోరారు.

## విద్యా, ఆరోగ్య హక్కుల పరిరక్షణకు సిసిఆర్ వినతిపత్రాలు



మచిలీపట్నం మేజర్ న్యూస్ ఆగస్టు 04: జాతీయ స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) ఆధ్వర్యంలో ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కృష్ణాజిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ ఓ), జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) కార్యాలయాల లో వినతిపత్రాలు, సమాచార దరఖాస్తులు సమర్పించే ప్రత్యేక కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యం గా రెండు ప్రధాన అంశాలపై కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కృష్ణాజిల్లా సభ్యులు పెయ్యల సురేష్ బాబు, జంగాల నాగేంద్ర రావు, కాండ్రు అలెగ్జాండర్ లు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిసిఆర్ సభ్యులు పెయ్యల సురేష్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశా లల్లో 25% ఉచిత సీట్ల అమలుపై స్పష్టత కోరుతూ కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారికి సమాచార దరఖా స్తు(ఆర్టీఐ) దాఖలు చేశామని, పేద విద్యార్థులకు న్యాయమైన అవకాశాలు లభించేందుకు ఇది చాలా కీలకమని పేర్కొన్నారు. అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ – 2010 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలని,, వినియోగదారుల రక్షణ చట్టం – 2019 ప్రకారం ఆరోగ్య సేవలపై బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డిఎంహెచ్ ఓ)కు వినతిపత్రం సమర్పించామన్నారు. అదేవిధంగా డిఇఓ కు సమాచార దరఖాస్తు, డిఎంహెచ్ ఓకు వినతిపత్రం సమర్పించడం ద్వారా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులము ప్రజా హక్కుల పరిరక్షణలో తమ బాధ్యతను నిలబెట్టుకుంటూ, ప్రభుత్వ యంత్రాంగాన్ని బాధ్యతాయుతంగా నడిపించే దిశగా మరో కీలక అడుగు వేసామన్నారు. ప్రజల విద్యా, ఆరోగ్య హక్కుల పరిరక్షణకు ఈ ఉద్యమం మరింత బలపడాలని జాతీయ స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆశిస్తోందని, సామాజిక చైతన్యం పెరిగేందుకు ప్రతి పౌరుడు సిసిఆర్ లో భాగస్వామి కావాలంటూ సిసిఆర్ సభ్యులు పెయ్యల సురేష్ బాబు, జంగాల నాగేంద్ర రావు, కాండ్రు అలెగ్జాండర్ లు పిలుపునిచ్చారు.

## ఘనంగా కరుణశ్రీ జయంతి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : నవ రసాలలో కరుణ రసానికి ఎంతో ప్రాధాన్యత ఉందని కరుణ రసం పై కవితలు రాసి జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రజల హృద యాల్లో నిలిచి పోయారని,సిరికవి డా చింతలపాటి మురళీకృష్ణ అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్టార్ స్కూలులో జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. పాపయ్య శాస్త్రి చిత్రపటానికి పలువురు మానవతా వాదులు,సాహితీ ప్రియులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోసిరి కవి డా చింతలపాటి మురళీకృష్ణ ముఖ్య అతి థిగా పాల్గొని,ప్రసంగించారు. పాపయ్య శాస్త్రి రచించిన,కరుణశ్రీ, విజయశ్రీ ఖండ కావ్యాలలోని పద్యాలను మృదుమధురంగా వినిపించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విద్వాన్ ముదిగొండ శాస్త్రి మాట్లాడు తూ, పుష్ప విలాపంగేయాన్ని పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో మానవతా కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు, స్టార్ విద్యా సంస్థల మెంటార్ పి శ్రీరాం,మానవతా మచిలీపట్నం శాఖ జాయింట్ సెక్రటరీ పి వి ఫణికుమార్,ప్రిన్సిపాల్ గౌసియా తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా డా చింతలపాటి మురళీకృష్ణను ఘనంగా సత్కరించారు.

## నులి పురుగుల నివారణ గోడ పత్రిక ఆవిష్కరణ.



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈ నెల 12 వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు వేసేలా చూడాలని మచిలీపట్నం జిల్లా కలెక్టర్ ఆఫీసులో నిర్వహించిన, జిల్లాలోని అన్ని శాఖల సమన్వయ కమిటీ సమావేశంలో డీఆర్వో కే. చంద్రశేఖరరావు తెలియజేసారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించిన అనంతరం, సంబంధిత శాఖల వారు ఈ కార్యక్రమానికి సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. డిటిసిఓ డా.ఎ వెంకట్రావు మాట్లాడుతూ బాల బాలికల జీర్ణ వ్యవస్థలో చేరిన నులి పురుగుల వలన రక్త హీనత ఏర్పడు తుందని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని అంగన్వాడీ,అన్ని యాజమాన్యాల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, నర్సింగ్, సాంకేతిక కళాశాలలో నిర్వహిస్తోందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అదనపు ఎస్పీ సత్యనారాయణ,కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి,మెప్మా పిడి పి.సాయిబాబు,ఆర్టిఓ కే. స్వాతి, జిల్లా ఆర్బీఎస్కే కార్యక్రమ నిర్వహణాధికారి డా. హిమబిందు, ఆర్బీఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ : స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని పాఠశాల ప్రధానో పాధ్యాయులు నక్కా బాబురావు అన్నారు. సోమవారం నాడు ఆయన ఆధ్వర్యంలో పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులకు, ఇటీవల బదిలీలలో పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పని చేసి పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయినులు లీల, నాగజ్యోతి, కుసుమలత, స్వాతిల సేవలను ప్రశంసించారు. అలాగే పాఠశాలకు ఇటీవల బదిలీలపై వచ్చిన వేగినేటి రమణ, ముక్కా సత్యనారాయణ, స్వాతి శిల్పల విద్యాపరమైన సేవలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల భౌతిక వనరుల అభివృద్ధికి గ్రామ దాతలు,పెద్దలతోపాటు గౌరవ శాసనసభ్యులు కూడా కట్టుబడి ఉన్నారని బాబురావు అన్నారు. ఇప్పటికే పాఠశాల అభివృద్ధికి ప్ర ణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. అదనపు సమయాన్ని కేటా యించి బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపాధ్యాయులు ముందుకు వస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి రమణ, ముక్కా సత్యనారాయణ, బండి రాఘవ, నల్లూరి పద్మ, ఉష, వెంకటేశ్వరరావు, ప్రమీల, భారతి, వాణి, త్రివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం





### జిల్లా గవర్నర్ ఆంజనేయులు

### చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ముమ్మనేని నాని అట్టహాసంగా ప్రమాణస్వీకారం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమాల నిర్వహణలో మేటిగా చల్లపల్లి లయన్స్ క్లబ్‌సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా గవర్నర్ వివిపిఎస్. ఆంజనేయులు, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ దామెర్ల శ్రీశాంతిలు అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక శారదా గ్రాండియర్ ఫంక్షన్ హాలులో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్షు నిగా ఉప సర్పంచ్ ముమ్మనేని నాని అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించగా, కార్యదర్శిగా వరదా హరిగోపాల్, కోశాధికారిగా నర్రా సాయిబాబులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అతిథులు మాట్లాడుతూ, చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవల్లో వారికి వారే సాటి అని అభినందించారు. జిల్లా క్లబ్ ఏ కార్యక్రమం ఇచ్చినా విజయవంతంగా పూర్తిచేస్తారనీ, ఆదర్శవంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఉపసర్పంచ్ గా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసే ముమ్మనేని నాని లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికకావటం అభినందనీయమనీ, జిల్లాలో బెస్ట్ ప్రెసిడెంట్‌గా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్య క్షునిగా బాధ్యతలు స్వీకరించిన నాని మాట్లాడుతూ, తోటి లయన్స్ క్లబ్ సభ్యు ల సహకారంతో అందరూ మెచ్చేరీతిలో, ఆదర్శవంతంగా సేవలందిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా ప్రతినిధులు సిహెచ్, శ్రీని వాసరెడ్డి, మద్దినేని చక్రధర్, కొర్రకూటి శ్యామ్ ప్రసాద్, డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ, డాక్టర్ యక్కటి సుధాకర్ బాబు, జడ్ సి మోపిదేవి వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.రాజేశ్వరరావు, ముత్యప్రసాద్, గత అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్, ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్, పారిశ్రామికవేత్తలు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోనేరు మారుతీప్రసాద్, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, రైతునేత వీరమాచనేని భవానీప్రసాద్, ఏఎంసి చైర్మన్లు తోట కనకదుర్గ, దోనెపూడి శివరామయ్య, డీసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, డీటీ శ్రీలత, ఎల్ఐసి బీఎం ఆకుల హరిప్రసాద్, ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, కోనేరు బలరాం, రావి నాగేశ్వరరావు, హనుమనుల సురేంద్రనాథ్ బెనర్జీ, అడ్డాడ ప్రసాద్ బాబు, ఆకుల స్వభూప్రసాద్, దాసి సీతారామరాజు, బోలెం రామారావు, అడపా రాంబాబు, పీవీ.మాధవేంద్రరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.జి.ఏ. భాషా, టి.సాంబశివరావు, ఏఎల్ఆర్ కె.ప్రసాద్, పరిసి జలంధర్ కుమార్, ఉప్పల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ముమ్మనేని నానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వార్డు సభ్యులు అంబటి భువనేశ్వరరావు, బళ్ళా వాసు, మిత్రబృందం వేముల హరికృష్ణ, మోర్ల శివ, బుల్లా కిషోర్, జన్ను నాంచారయ్య, వివిధవర్గాల ప్రముకులు, ప్రజలు పెద్దఎత్తున పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు పేద విద్యార్థులకు నాని రూ.5 వేలు చొప్పున సాయంగా అందచేశారు. నూతనంగా పెదకళ్లేపల్లి లయన్స్ క్లబ్ శాఖను ఏర్పాటుచేశారు. అధ్యక్షునిగా గొర్రెపాటి రమేష్ చంద్ర ఎన్నికకాగా, ఆయనచేత ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా గవర్నర్ ప్రకటించారు.

## రూ.కోటితో సీతారామస్వామి నూతన దేవాలయం



**వత్సవాయి ఆగస్టు 4 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మంగోల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానం జీర్ణవర్ధన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు కావడంతో శ్రీ సీతారామస్వామి వారి నూతన దేవాలయ నిర్మాణం కొరకు సోమవారం పనులు ప్రారంభించారు. ముందుగాపర్యవేక్షణ అధికారిగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దుడకా జనార్దన రావు. గ్రామ పెద్దలు మన్నె నారాయణరావు పూజారులు వైదిక సాంప్రదాయక ప్రకారం పూజలు నిర్వహించారు.స్వామి అమ్మవార్ల విగ్రహాలను తొలగించి వాటి కింద ఉన్న రక్ష రేఖ పత్రాలు మొదలగు ఖనిజా రూపాలు లభ్యం అయినవి. వాటిని అధికారులు పర్యవేక్షణ భద్రపరిచారు.

## సేవామూర్తి శత జయంతికి సేవతో శ్రీకారం





**కోడూరు మేజర్ న్యూస్ :** సేవామూర్తి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలకు వారి మనుమడు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సేవతో శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం కోడూరు మండలం రామకృష్ణాపురంలో నిరుపేద ఎస్టీలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కృష్ణారావు శత జయంతి సందర్భంగా కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు ఆధ్వర్యంలో మండలి వెంకట్రామ్ చేతులమీదుగా వృద్దులు, స్త్రీలు, పురుషులకు నూతన వస్త్రాలు అందచేశారు. కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, నాయకులు అద్దంకి పాండురంగారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, గొరిపర్తి శ్రీనివాసరావు, తోట సోమశేఖర్, తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు డిప్యూటీ ఎంపిడిఓ అంజనాదేవి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల పరిషత్ డిప్యూటీ ఎంపిడిఓగా జివిఎస్ అంజనాదేవి సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. యిప్పటివరకు డిప్యూటీ ఎంపిడిఓ బాధ్యతలు నిర్వహించిన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు నుండి జివిఎస్ అంజనాదేవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో కురుమద్దాలి పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన జివిఎస్ అంజనాదేవి పదోన్నతిపై గుడ్లవల్లేరు డిప్యూటీ ఎంపిడిఓ గా నియమితులైనారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, గుడ్లవల్లేరు కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, మండల పరిషత్ సిబ్బంది, మండలంలోని వివిధ పంచాయతీల కార్యదర్శులు డిప్యూటీ ఎంపిడిఓ అంజనాదేవి కి పుష్పగుచ్ఛాలు అందించి, అభినందనలు తెలిపారు.

## మఠం శివాలయం పునర్నిర్మాణానికి దాతలు విరాళం



**జగ్గయ్యపేట,ఆగస్టు 4,మేజర్ న్యూస్:** పట్టణము పాలేటివొడ్డున వేంచేసియున్న శివ పంచాయతన క్షేత్రం.మఠం శివాలయం( సంపూర్ణ కృష్ణ శిలలతో ) పునర్నిర్మాణమునకు భక్తులు జవ్వాజి ఆదిలక్ష్మి (బ్రహ్మానందం), కుటుంబ సభ్యులు సంయుక్తంగా కమిటీ సభ్యులకు 2,00,116/- ( 2 లక్షల నూట పదహార్లు) విరాళముగా అందచేశారు. వారికి, వారి కుటుంబానికి పంచాయతన సహిత శివయ్య, కంచి పీఠాధిపతుల వారి ఆశీస్సులు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో మీ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని కమిటీ వారు వారిని కోరారు.

## దివిసీమ గాంధీ శతజయంతి సందర్భంగా అన్నదానం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నేత యార్లగడ్డ శ్రీనివాసరావు వితరణతో స్థానిక సీయోను వృ ద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు అన్నదానం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, ఏఎంసీ డైరెక్టర్ నాదెళ్ల వెంకట నరసయ్య, నేతలు మోర్ల శివ, షేక్ నబీఘోరీ, తాతా ప్రదీప్, గుత్తికొండ వంశీకృష్ణ, బి.కనకదుర్గ, పఠాన్ జిలానీ, ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావులు పాల్గొన్నారు. చల్లపల్లి జనసేన కార్యాలయంలో మండలి కృష్ణారావు శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ నేత రావి రాజేశ్వరరావు, జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, అడపా రవి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా దివిసీమకు కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు.

## కంచల ఏటూరు మేజర్ కాలువలకు జల హారతి



**నందిగామ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** గౌరవరం హెడ్ రెగ్యులేటర్ నుంచి కంచల ఏటూరు మేజర్ కాలువలకు నీటి విడుదల కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్,శాసనసభ్యులు తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జల హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కాలువల నీటి విడుదలతో స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, పంటల ఉత్పాదకత పెరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.నెట్టెం రఘురాం మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ, సాగునీటి సౌకర్యం రైతుల జీవనోపాధికి కీలకమని, ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి ఈ నీటి విడుదల కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్పి యంత్రాంగం అధికారులు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డిసి చైర్మన్లు రాటకొండ చంద్రశేఖర్, గోపాలరావు, స్కిన్ ప్రెసిడెంట్లు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జల హారతిని విజయవంతం చేశారు.



## నిరుపేద విద్యార్థికి శీరం ప్రసాద్ ఆర్థిక సహాయం

**పెదన మేజర్ న్యూస్ :** మట్టిలో మాణిక్యాల లాంటి పేద విద్యార్థులు తమ ప్రతిభను కనబరచాలే గాని వారి ఆర్థిక పరిస్థితి వారి చదువులకు ఆటంకం కాకూడదని ఒక నిరుపేద విద్యార్థికి తన పరీక్షల ఫీజు కింద ఆర్థిక సహాయం నగదును అందించామని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆరేపల్లి కిషోర్ అనే పేద విద్యార్థికి 5000 రూపాయలు నగదును ప్రెస్ క్లబ్ సభ్యుల కోరిక మేర సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందించారు.ఈ సందర్భంగా శీరం ప్రసాద్ మాట్లాడుతూ సెంట్ ఇన్సెంటు పల్లోటి పాఠశాలలో ఆరేపల్లి కిషోర్ పదవ తరగతి చదువుతున్నాడని అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని, మంచి ప్రతిభ గల విద్యార్థి అని పెదన ప్రెస్ క్లబ్ సభ్యులు తెలపడంతో వెంటనే స్పందించామన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి నడుం కట్టాలి వారి భవిష్యత్తు మెరుగవ్వాలంటే చిన్న సాయం ఎంతో ప్రయోజనాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా శీరం ప్రసాద్ ను పెదన ప్రెస్ క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు పుట్టి కృష్ణప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యండూరి సుబ్రహ్మణ్యం, సభ్యులు అద్దంకి శంకర్, తోకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అభివృద్ధిలో వైద్యులు భాగస్వాములు కావాలి



**గన్నవరం, ఆగస్టు 4, మేజర్ న్యూస్ :** దైవం మనిషికి ప్రాణం పోస్తే ఆ వ్యక్తి ప్రాణం పోకుండా కాపాడి పునః జీవితాన్ని ఇచ్చే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, అందుకే మన సమాజంలో వైద్యులను దైవం గా భావిస్తారని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని చిన్నఆవుటపల్లి గ్రామంలో గల పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో వారం రోజులపాటు జరిగే ఆరోగ్య అవగాహన ప్రదర్శనను సోమవారం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యులు కేవలం డబ్బు సంపాదన కోసమే కాకుండా మానసిక తృప్తి కోసం పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎంతోమంది వైద్యులు పేద రోగులకు ఉచితంగా వైద్య సాయం చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వైద్యులకు అనునిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదుర్కొని రోగుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో వైద్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో అధునాతన వసతులతో కూడిన వైద్యశాలలు అందుబాటులో లేకపోవడంతో రోగులు హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు తరలి వెళ్లి వైద్య చికిత్సలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకుంటున్న వైద్య విద్యార్థులు ప్రపంచంలో మేటి రాజధానిగా నిలవబోతున్న అమరావతి ప్రాంతంలో వైద్యశాలలు ఏర్పాటు చేసి అమరావతిని మెడికల్ హబ్ గా చేసే ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నాలు చేయాలని కోరారు. ఏ వృత్తిలో అయినా గెలుపుకు దగ్గర దారులంటూ లేవన్న యార్లగడ్డ హార్డ్ వర్క్ ద్వారానే గెలుపు సాధ్యమని స్పష్టం చేశారు. 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిద్ధార్థ అకాడమీ లాభాపేక్ష లేకుండా నేడు 20 విద్యాసంస్థలతో, ప్రతి ఏటా 26 వేల మంది విద్యార్థులకు విద్యను అందించటం అభినందనీయమన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాఠశాలలు, కళాశాలలను అకాడమీ తీసుకుని వాటికి పూర్వవైభం తీసుకురావటానికి కృషి చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమని దీన్ని నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని, అధ్యాపకులను, విద్యార్థులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య మాట్లాడుతూ యార్లగడ్డ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్న యార్లగడ్డను ఏదైనా పని అడిగితే ఆపని పూర్తి అయ్యేవరకు ఫాలోఅప్ చేస్తారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మేజర్ భీమేశ్వరరావు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కోశాధికారి సూర్రెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో అనిల్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు, తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన ఆసాంతం తిలకించిన యార్లగడ్డ విద్యార్థులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నీడ నిచ్చే చెట్టుకొట్టు కాసు పట్టు

## కేంద్రం వద్ద పిల్లలకు నీడ నిచ్చే చెట్టునే అమ్ముకుని సొమ్ము చేసుకోవాలనుకున్న వైనం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గంగినేని పాలెం గ్రామంలోని ఎస్సీ ఏరియాలో అంగన్వాడీ కార్యకర్త అత్యాశకు పోయి అంగన్వాడీ కేంద్రం వద్ద పిల్ల పిల్లలకు లేడనిచ్చే చెట్టుని అక్కడ ఉన్న నేరేడు చెట్టును రూ.4 వేలకు అమ్ముకోవాలని కొమ్మలు కట్ చేయిస్తుందటంతో గ్రామ పెద్దలు అడ్డుపడ్డారు. దీంతో నేరేడు పండ్ల చెట్టు జీవంతో ఉంది.. లేకుంటే ఈ పాటికి నేలమట్టం అయ్యేది. అంగన్వాడీ కార్యకర్త జేబులోకి రూ.4 వేలు వెళ్లేవి. ఎంత ధైర్యం ఉంటే నీడను ఫలాలను ఇచ్చే చెట్టును ఇలా నరికి అమ్ముకుంటుందని తల్లులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చెట్టు నరికించాలని చూసిన అంగన్వాడీ కార్యకర్తపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై మైలవరం సిడిపిఓ వివరణ ఇస్తూ కేంద్రానికి వెళ్లి పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# 5 పార్ట్స్ ఆఫ్ నీమ్ ఫార్ములాతో సరికొత్తగా హిమాలయ వెల్‌నెస్ ఫేస్ వాష్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలో ప్రకృతిసిద్ధ వ్యక్తిగత సంరక్షణలో అగ్రగామి హిమాలయ సరికొత్తగా ప్యూరిఫైయింగ్ నీమ్ ఫేస్‌వాష్ తో ముందుకు వచ్చింది. మొటిమల బారిన పడిన చర్మ సంరక్షణలో దేశంలోనే హిమాలయ గత ఇరవై ఐదు ఏళ్లుగా ఎంతో ప్రాచుర్యం పొందింది. 5 పార్ట్స్ ఆఫ్ నీమ్ ఫార్ములేషన్‌తో అప్‌గ్రేడ్ చేయబడింది. ఈ బ్రాండ్ ప్రధాన ఫేస్ వాష్ చర్మ సంరక్షణలో మొటిమల సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా వచ్చింది. రెండు దశాబ్దాలకు పైగా హిమాలయ వేప ఫేస్ వాష్ దేశంలో మొటిమల బారిన పడే చర్మానికి అత్యంత విశ్వసనీయ ఎంపికగా ఉంది. చాలా ఫేస్ వాష్‌లు మొటిమలకు చికిత్స చేయడంపై దృష్టి పెట్టాయి. కానీ మొటిమల పునరావృతం సాధారణమైపోయింది. కొత్త హిమాలయ వేప ఫేస్‌వాష్ ఈ సమస్యను పరిష్కరించే విధంగా ప్రత్యేకంగా తయారైంది. వేప చెట్టులోని ఐదు శక్తివంతమైన భాగాలతో ఇది తయారైంది. అవి.. పక్వమైన ఆకులు, లేత ఆకులు, పువ్వులు, పండ్లు, కాండంతో సమృద్ధిగా ఉండే ఈ కొత్త ఫార్ములా మొటిమలను విచ్ఛిన్నం చేయడానికి తిరిగి రాకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. ఈ సందర్భంగా రాజేష్ కృష్ణమూర్తి బిజినెస్ డైరెక్టర్ – కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్, హిమాలయ వెల్‌నెస్ కంపెనీ మాట్లాడుతూ హిమాలయ వేప ఫేస్ వాష్ దేశంలోని కోట్లాది మందికి విశ్వసనీయమైన ఉత్పత్తిగా నిలిచిందన్నారు. ఇప్పుడు ఇది ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతుందని తెలిపారు. నవీన పరిశోధన ఆధారంగా వేపలోని 5 పార్ట్స్ ఆఫ్ నీమ్ శక్తిని కలిపి ఈ ఫార్ములా తయారు చేశామన్నారు. దీని ద్వారా ఆరోగ్యంగా కనిపించే చర్మాన్ని యువత పొందగలరన్నారు. ఈ సందర్భంగా రాగిని హరిహరన్, మార్కెటింగ్ డైరెక్టర్ – బ్యూటీ, పర్సనల్ కేర్, హిమాలయ వెల్‌నెస్ కంపెనీ మాట్లాడుతూ మొటిమల సమస్య ఎప్పటికప్పుడు పునరావృతం అవుతూ ఉంటుందన్నారు. ఈ సమస్యకు ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. ఈ కొత్త ఫార్ములా ద్వారా దీనికి పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇది శాస్త్రీయంగా ధృవీకరిం చబడిందన్నారు. మొటిమల సమస్యకు ముగింపు చెప్పే దిశగా ఒక కీలక ముందడుగు అన్నారు. చర్మం మృదువుగా ఉండేలా చేస్తుందన్నారు. ప్రమాణాల ప్రకారం ప్రభావవంతంగా పని చేస్తుందని క్లినికల్ పరీక్షలో ధృవీకరించబడిం దన్నారు. ఈ కొత్త హిమాలయ వేప ఫేస్‌వాష్ ఐదో రోజు నుంచే మొటిమలు తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. మొటిమలు, మచ్చలు తగ్గించడంలోనూ సహాయపడుతుందన్నారు. ఆకర్షణీయమైన చర్మం మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ ఆశత్ జనరల్ మేనేజర్ – ఫేస్ కేర్ కేటగిరీ, హిమాలయ వెల్‌నెస్ మాట్లాడుతూ ఇరువై ఏళ్లుగా వేప ఫేస్‌వాష్ కోట్లాది మందికి నమ్మకమైన ఎంపికగా నిలిచిందన్నారు. ఇంటింటికి ప్రియమైన ఫేస్‌వాష్‌గా నిలబడటమే కాకుండా, ఇప్పుడు ఇది క్లినికల్‌గా నిరూపితమైందన్నారు. తాత్కాలిక పరిష్కారం నుంచి దీర్ఘకాలిక పరిష్కారం వైపు ఇది తీసుకెళ్తుందన్నారు. వేప చెట్టు చాలాకాలంగా పవిత్రతకు, హీలింగ్‌కి ప్రతీకగా ఉందన్నారు. హిమాలయ ఈ కొత్త ఫార్ములాతో వేపకు ఒక కొత్త పాత్రను ఇచ్చిందన్నారు. ఫలితాలపై ఆధారపడిన చర్మ సంరక్షణలో దీనిని కేంద్రంగా నిలబెట్టిందన్నారు. యువతను సబ్బు వాడకం నుంచి సమర్థవంతమైన స్కిన్‌కేర్ వైపు, తాత్కాలిక ఉపశమనం నుంచి నివారణ వైపు తీసుకెళ్లాలన్న ఆశతో ఈ ఫార్ములాను తయారు చేశామన్నారు. ఈ రీలాంచ్ ద్వారా ప్రకృతి ఆధారిత పదార్థాలపై ఆధారపడిన శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల హిమాలయ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మొటిమల సమస్యను ఎదుర్కొంటున్న యువతీ యువకులు ఈ కొత్త హిమాలయ వేప ఫేస్‌వాష్ సరైన పరిష్కారం అన్నారు. ఇది వినియోగదారులను తాత్కాలిక పరిష్కారాల నుంచి శాశ్వత పరిష్కారాల వైపు మారేలా మార్గనిర్దేశం చేస్తుందన్నారు. మొటిమల కష్టాలకు చెక్ పెట్టవచ్చన్నారు. ప్రకృతి, శాస్త్ర సహాయంతో మెరిసే చర్మాన్ని పొందవచ్చన్నారు.

# రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మర్సుమల్లి పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమా ణస్వీకార కార్యక్రమం లో మైలవరం శాసన సభ్యులు వసంత వెంక ట కృష్ణప్రసాదు సోమ వారం పాల్గొన్నారు. చైర్మన్‌గా కిలారు సత్యనారాయణ, సభ్యులుగా నీలపాల వెంకటేశ్వరరావు, సగ్గుర్తి శ్యాంబాబు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన త్రిసభ్య కమిటీని అభినందించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లా డుతూ త్రిసభ్య కమిటీ సభ్యులు రైతులకు విశేషంగా సేవలను అందించాలని సూచించారు. రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండాలన్నారు. ప్రభు త్వ లక్ష్యాల మేరకు రైతుల అభ్యున్నతి ప్రధాన ధ్యేయంగా కృషి చేయాల న్నారు. సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు తోడు సొసైటీ ద్వారా రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ' కింద రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు వెల్లడించారు.వ్యవసాయ సీజన్ ఆరంభం నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంట్రప్రగడలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణ



**పెదపారుపూడి ఆగస్టు 4 మేజర్ న్యూస్:** ఈనెల 1వ తేదీ నుండి జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం వెంట్రప్రగడ శివారు పెదదళితవాడ అంగన్ వాడి కేంద్రం- 5లో కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ మసిముక్కు శివ నాగమణి అధ్యక్షతన సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అంతేకాక తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి కి కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లి కి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లాంటివి రావని కాన్పుకు కాన్పుకు మధ్య గ్యాప్ ఉంటుందని, ఆర్థికంగా కూడా పాలసీసాలు, పాల పౌడర్లు కొనుక్కునే అవసరం ఉండదని వివరించారు. దీనివల్ల బిడ్డ ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుందని తన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# పమిడిముక్కలలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణ



**పమిడిముక్కల ఆగస్టు 4 మేజర్ న్యూస్ :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం పమిడిముక్కల లోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉష ఈ కార్యక్రమంలో పాల్గొని తల్లులకు పలు సూచనలు అందించారు. గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు బిడ్డ పుట్టిన తరువాత తల్లిపాలను ఇవ్వడం అలవాటు చేసుకోవాలన్నారు. తద్వారా బిడ్డల ఆరోగ్యతోపాటు తల్లుల ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ విధంగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోకుండా ఉండగలుగుతారన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత తప్పనిసరిగా కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని, అవకాశం ఉంటే రెండు సంవత్సరాల కాలం పాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండగలుగుతారని ఉష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రతినెల అవగాహన ర్యాలీలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రతినెల 5వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై అవగాహన ర్యాలీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో సోమవారం డిజిటల్ సేవలలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.-ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా 26 శాఖలకు చెందిన 530కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ 95523 00009 అనే నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ఈ నెల 5వ తేదీ మంగళవారం నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. అవగాహన ర్యాలీలలో విఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు పాల్గొనాలని, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల 5వ తేదీ నిర్వహించే ర్యాలీలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. పోస్టర్ విడుదల కార్యక్రమములో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి జ్యోతి, డిఆర్ డిఎ పిడి. ఏఎన్వి నాంచారరావు, ఉన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే వెంకట దుర్గ ప్రసాద్ నాని పేర్కొన్నారు. మచిలీపట్నం శాసనసభ్యులు, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మచిలీపట్నం మండలంలోని గోకవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 750 క్వింటాళ్ల నాణ్యమైన వసిష్ట వేరుశనగ విత్తనాలను 12 గ్రామాల రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఒక్కొక్క రైతుకు 60 కిలోల చొప్పున విత్తనాలు ఇవ్వగా, మొత్తం 2500 బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసిన విత్తనాలను ఉచితంగాను, సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పంటల సాగు కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. వ్యవసాయ సంయుక్త సంస్థలకు మనోహర్ మాట్లాడుతూ ఈ విత్తనాల పంపిణీ ద్వారా రైతులకు అధిక దిగుబడులు పొందే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు మనోహర్, వ్యవసాయ సంచాలకురాలు రామదేవి, వ్యవసాయ అధికారులు రామ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక నాయకులు లంకె శేషగిరి అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ జిఇసిలో నేడు జీరో సెమిస్టర్ తరగతులు ప్రారంభం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఈ) నిబంధనలను అనుసరించి శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు మొదటి సంవత్సరము ఇంజనీరింగ్ విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నేడు జీరో సెమిస్టర్ తరగతులు ప్రారంభమైనవి. 27 సంవత్సరముల అనుభవంతో ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది రాళ్ళు వేసి, తీర్చిదిద్దిన శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలపై అత్యంత విశ్వాసం, నమ్మకం ఉంచి తమ పిల్లలను కళాశాలలో చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విధి విధానాలను, నియమాలను క్రమశిక్షణాయుతంగా పాటించవలెనని హితవు పలికారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల ప్రోత్సాహకంగా ఇచ్చే వివిధ పతకాల వివరాలను తెలియచేసారు. వివిధ ఆశయాలు, ఆలోచనలతో విభిన్న ప్రాంతాల నుండి నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి విచ్చేసిన విద్యార్థులను ఒకే త్రాటిపైకి తీసుకు వచ్చే ప్రయత్నంగా విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే వివిధ వినూత్న కార్యక్రమాలను నేటి నుండి 14 ఆగష్టు వరకు నిర్వహించే ఇండక్షన్ ప్రోగ్రాంలో పొందు పరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలియజేశారు. ఇందులో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ చట్టం అమలు, మనిషి శ్రేయస్సు కోసం యోగా ప్రక్రియ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడల పాత్ర, ప్రకృతి విలాపం-మనిషి కి ప్రకృతి పట్ల ఉండవలసిన కనీస బాధ్యత, ప్రేమ,పరిశ్రమలో రేపటి ఉన్నత స్థాయికి నేడు సంసిద్ధంగా ఉండడం ఎలా?, నీ జీవితానికి నీవే శిల్పివి - మానసిక ధృడత్వానికి ప్రేరణ, సంగీతం - వ్యక్తిత్వ వికాసానికి మధుర స్ఫూర్తి, విద్యా సంబంధిత నిబంధనలు, ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ (ఆవిష్కరణ, పొదగడం) లపై అవగాహన, ఆరోగ్యం-పోషణ-మానసిక క్షేమం వంటి సామాజిక బాధ్యత, మానసిక, శారీరక ఆరోగ్య, క్రీడా ప్రాముఖ్య కలిగిన, పర్యావరణ, ఉద్యోగ, విద్యా సంబంధిత నియమాలు, నైపుణ్య సంబంధిత కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేయడమే కాకుండా, ఇంజనీరింగ్ విద్యకు సంబంధించిన వివిధ విషయాలపై పునఃశ్చరణ తరగతులను కూడా నిర్వహించుటకు ప్రణాళికను రూపొందించామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ పి.సిద్ధయ్య నూతన విద్యార్థులకు ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలియచేసారు. యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లల సంరక్షణతో పాటుగా వారి దినచర్యలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పూర్వ విద్యార్థుల శక్తీయుక్తులను ప్రస్తావించి నూతన విద్యార్థులలో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పి.సిద్ధయ్య, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, పి.జి.సి.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, ఏ.ఎస్.&ఏ. డైరెక్టర్ డాక్టర్ ఎం.కామరాజు, ఎస్.ఐ.పి.-2025 కో- ఆర్డినేటర్స్ డాక్టర్ ఎల్.ఆర్.శ్రీనివాస్, డాక్టర్ యస్. సురేష్ వివిధ విభాగాధిపతులను డాక్టర్ బుర్రా కరుణ కుమార్ సభకు పరిచయం చేశారు. కళాశాల ఏర్పాటు చేసిన బోజన సదుపాయాన్ని నూతన విద్యార్దులు, వారి తల్లితండ్రులు వినియోగించుకున్నారు. అనంతరం విభాగాల వారిగా విద్యార్దులను ఆయా విభాగాలకు పంపి, విభాగాదిపతుల సమక్షంలో విభాగ అధ్యాపకులను, స్థితిగతులను పరిచయం చేశారు.





## నీరు లేక ఎండిపోతున్న వరి నారుమడులు

పై చిత్రం చూశారా? చుట్టూ పొలం ఎండిపోయినా.. మధ్యలో మాత్రం పచ్చగా కాంతులీనుతోంది. అక్కడ ట్యాంకర్ ద్వారా నీరు పడుతున్న రైతు పేరు బడే ధనరాజారావు. కోడూరు మండలం పరిధిలోని ఉల్లిపాలెం గ్రామం. ఇక్కడ రైతులు వరినారుమళ్లు పోసి 20 రోజులు కాగా, ఆ గ్రామానికి వెళ్లే 11వ నంబర్ పంటకాలువకు నేటి వరకు చుక్క నీరు కూడా వెళ్లలేదు. వర్షాల మీద ఆధారపడి రైతులు వరి నారుమళ్లను పోశారు. ఇటీవల వారం రోజుల పాటు వర్షం కురవడంతో నారుమళ్లకు నీటితడి సరిపోయింది. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండడంతో నారుమళ్లు నెర్రెలిచ్చాయి. నీరు లేకపోవడంతో చేతికొచ్చిన నారుమళ్లు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. దీంతో రైతు ధనరాజారావు తాను పోసిన రెండు ఎకరాలకు సంబంధిం చిన నారుమడికి వాటర్ ట్యాకర్ నీటిని తడిపారు. మరో వారం రోజుల్లో వరినారు నాట్లు వేసేందుకు తయారవుతుందని, ఇప్పుడు నీరు లేక నారుమడి ఎండిపోతే చేసిన కష్టం వృథా అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

- కోడూరు మేజర్ న్యూస్ :

## మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే స్వామిత్వ

**స్వామిత్వ' సర్వేని భూములు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి... గోపు సత్యనారాయణ**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వామిత్వ ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టవచ్చని, మెరుగైన సాంకేతికతతో కూడిన 'స్వామిత్వ' సర్వేని భూములు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్య క్షులు గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం కానూరులో 'స్వామిత్వ' ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపు సత్యనారాయణ మాట్లాడుతూ స్వామిత్వ, అనగా సర్వే ఆఫ్ విలేజెస్ అబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొ వైజెడ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియా, అని అన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో రీసర్వే ద్వారా మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, అని మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పధకమన్నారు. దీని వల్ల భూములు ఉన్న రైతులకు భూ సమస్యలు తొలగిపోతాయన్నారు. చాలా కాలంగా డిస్ప్యూట్స్ లో ఉన్న ఆస్తుల కు కూడా మోక్షం కలుగుతుందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టి న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 'గోపు' ధన్యవాదాలు తెలియజేసారు. పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, చెక్కా ఏడుకొండలు, బొమ్మిడి పెద ఏడుకొండలు,పీత రాము,బొలిశెట్టి నాని, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, గోపు వెంకట రమణ, మోపిదేవి కృష్ణ, అంగన్వాడీ సిబ్బంది, ఎ.ఎన్.ఎమ్, ఆశా వర్కర్లు, బుక్ కీపర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999